ong-5_ong-5.qxd 4/5/2026 12:02 AM Page 1



## అనకొండను తలపించే భారీ పెద్ద ప్రేగు - విజయవంతమైన శస్త్రచికిత్స

- యువకుడికి పొట్టలో 15కేజీల మలం చేరిక






**ఒంగోలు, ప్రభాతవార్త**

25 సంవత్సరాలు గల బాలుడు గత పది రోజులు తీవ్ర కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరం, ఆయాసం, వాంతులు, మరియు మలబద్ధకము, వలన కిమ్స్ హాస్పిటల్ నందు ప్రముఖ గ్యాస్ట్రో లాప్రోస్కోపిక్ సర్జన్ డా పెరుమాళ్ళ కార్తీక్ బాబుని సంప్రదించారు. బాలుడికి పరీక్షలు నిర్వహించిన అనంతరం బాలుడికి (సిగ్మాయిడ్ కొలన్) అనే పెద్ద ప్రేగు మడత పడి పెద్ద ప్రేగులో సుమారు 15 కేజీ బరువు గల మలం పేరుకుపోయి ఉందని వైద్యులు నిర్ధారించారు.దీనివలన బాలుడికి మలభద్ధకం, వాంతులు, కాలిగాయని వైద్యులు చెప్పారు. బాలుడికి డా కార్తీక్ బాబు పీ (గ్యాస్ట్రో లాప్రోస్కోపిక్ సర్జన్) డా ఏ రామకృష్ణ (అనస్థీషియా) శస్త్రచికిత్స నిర్వహించి ఆ ప్రేగును తొలగించడం జరిగింది. తద్వారా బాలుడికి ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడం జరిగిందని వైద్యులు తెలిపారు. సిగమయిడ్ వాలవుల్స్ అను వ్యాధి వలన ఈ పెద్ద ప్రేగు మడత పడడం జరుగుతుందని తద్వారా ప్రేగు వాపు, మలం చేరడం కొంతమందిలో జరుగుతుందని కానీ ఇంత స్థాయిలో 15కేజీ మలం చేరడం ప్రపంచం లో చాలా అరుదైన పరిస్థితిగా డా పెరుమాళ్ళ కార్తీక్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా మెడికల్ డైరెక్టర్ డా తూము శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ చేసిన బృందన్ని ఆపరేషన్, ఐసీయూ బృదాన్ని అభినందిస్తూ ఇటు వంటి క్లిష్ట పరిస్థితి మరియు ఆరుదైనా శాస్త్ర చేసి రోగిని కాపాడినందుకు అయన వైద్య బృందానికి అభినందనలు తెలియచేసారు మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కే అంకిరెడ్డి మాట్లాడుతూ ముందుగా డా కార్తీక్ బాబు పెరుమాళ్ళ వైద్య బృందన్ని అభినందిస్తూ ఈ లాంటి వైద్య సేవలు అందించడంలో మా వైద్య బృందం ఎల్లప్పుడూ అత్యానుదికమైన వైద్య సేవల తో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.

## ఇంపాక్ట్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన హెచ్‌యం సోమేపల్లి శ్రీనివాసరావు



**జె. పంగులూరు, ఏప్రియల్ 4, ప్రభాతవార్త**

విద్యార్థినీ, విద్యార్థులలో కంప్యూటర్ రంగంలో ఆసక్తిని పెంపొందించడానికి ఈ ఇంపాక్ట్ కోచింగ్ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందన్నారు ప్రధానోపాధ్యాయుడు సోమేపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల సమీపంలో గల సుధాకర్ మాస్టర్ గారి ఇంటిలో ఇంపాక్ట్ కోచింగ్ సెంటర్ ను పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ రంగానికి అనుబంధంగా గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి విద్యాసంస్థలను స్థాపించిన డైరెక్టర్ సుందర సింగ్ ను అభినందించారు పాఠశా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు. చందలూరు గ్రామ విద్యావేత్త అజిత్ ట్రస్ట్ చైర్మన్ వడ్డవల్లి వీరి నారాయణ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం కంప్యూటర్ రంగం వైపే పరుగు పెడుతున్న సమయంలో పంగులూరులో ఇన్పాక్ట్ కోచింగ్ సెంటర్ తో విద్యార్థులు చేరి రాబోయే రోజులలో కాబోయే విద్యావేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుందర సింగ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మల్లవరం సర్పంచ్ చిలుకూరి వీరయ్యకు ఘన సన్మానం



**జె.పంగులూరు, ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధి పరచటంలో సర్పంచుల పాత్ర ప్రముఖమైనదని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. అద్దంకి వైఎస్ఆర్సీపీ ఆఫీసులో జె.పంగులూరు మండలంలోని చిన్నమల్లవరం సర్పంచ్ చిలుకూరి వీరయ్య గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తమ పదవీ కాలాన్ని విజయవంతంగా ముగించుకున్న సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్. చిలుకూరి వీరయ్యకు ఇంచార్జ్ అశోక్ కుమార్ పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పంగులూరు మండల సమన్వయకర్త రావూరి శ్రీనివాసరావును ఇంచార్జ్ అశోక్ కుమార్ అభినంది స్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంచార్జ్ రావూరి శ్రీనివాసరావు, యువ నాయకులు చిలుకూరి అశోక్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒంగోలు చెన్నకేశవ స్వామి ఆలయంలో వైభవంగా చక్రస్నానం



**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**

కేశవ స్వామి పేట ప్రసన్న చెన్న కేశవ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం చక్రస్నాన మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. అర్చక స్వామి పరాంకుశం రమా నాథ చక్రవర్తి బృందం, సుదర్శన చక్ర తాళ్వార్ స్వరూపాన్ని మంత్ర పూర్వకంగా, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కోనేరులో... ముమ్మార్లు తీర్థం ఆడించారు. ఇందులో భాగంగా పలువురు భక్తులు సుదర్శన చక్రంతో పాటు, నీళ్లలో మునుగుతూ స్వామివారి సేవలో పాల్గొ న్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి రావెళ్ల శివశంకర్, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు తూము సుబ్బారావు, శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామిఆలయ భక్త బృంద ప్రతినిధులు కొప్పరావూరి సురేష్, కుర్రా ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యజ్ఞ పూర్ణాహుతి జరిగింది.పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## పొగాకు మహిళా కూలీకి సత్కారం



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు మండలం ఉలిచి గ్రామానికి చెందిన కొమ్ము దావీదమ్మ అనే పొగాకు మహిళా కూలి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల కి ఒక బ్యారెన్ కి సరిపడ 1200 కర్రలను ఒకే గుర్రం మీద అల్లటం గొప్ప విషయమని, శ్రమైక జీవన సౌందర్యం కి ఈ మహిళ నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య చైర్మన్ మండవ మురళీకృష్ణ అన్నారు. ఈ విధంగా అల్లిన మొట్టమొదటి మహిళా శ్రామికురాలు దావీదమ్మ అని అన్నారు. ఉలిచి గ్రామానికి చెందిన యర్రంనేని వెంకట శేషయ్యకు చెందిన బ్యారెన్ దగ్గర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమెను సత్కరించి మెమెంటో, బహుమతి, స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘం 1 క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, గుండ్లకమ్మ సామాజిక సాహిత్య సేవా సమాఖ్య అధ్యక్షుడు మండవ సుబ్బారావు, చుంచు సింగ య్య, ఎర్రంనేనీ వెంకట శేషయ్య, మన్నె హరి, మండవ మల్లికార్జున, కొండమూడి బ్రహ్మయ్య, కావూరి అశోక్, చోడవరపు శ్రీను పొగాకు రైతులు, కూలీలు పాల్గొని ఆమెని అభినందించారు

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడును తొలగించాలంటూ వైసీపీ నిరసన




**ఒంగోలు, ప్రభాతవార్త**

వైఎస్సార్‌సీపీ పార్టీ పిలుపు మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుని తన పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలు పట్టణంలో చెన్న కేశవస్వామి ఆలయం ఎదుట నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో టీటీడీలో జరుగుతున్న అక్రమాలపై ధ్వజమెత్తారు. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ, బీఆర్ నాయుడుని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే ఆయనకు హిందూ సాంప్రదాయం పట్ల గౌరవం లేదని, ఆయనకు దైవం అన్నా, ప్రజలు అన్నా లెక్క లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి ఆదెన్న, కటారి శంకర్, ఒంగోలు పట్టణ డివిజన్ అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది: మంత్రి డాక్టర్ డోలా



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు .కడలూరు బోట్ల అక్రమ చొరబాటును అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై సీఎం చంద్రబాబు నాయుడు అత్యున్నత కమిటీని నియమించి సమీక్షిస్తున్నారు. నాలుగు మెకనైజ్డ్ బోట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల బోట్లు అక్రమంగా మన జలాల్లోకి ప్రవేశించకుండా తీర ప్రాంతంలో మెరైన్ పోలీసులు, డ్రోన్లతో నిరంతరం నిఘా నిర్వహిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు కడలిపుత్రులకు ఏ కష్టం రానివ్వరు. మత్స్యకారులకు వేట నిషేధ భృతి రూ. 20 వేలకు పెంచాం. సబ్సిడీకి వలలు, మోటార్ బోట్లు అందిస్తున్నాం. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## మన బస్సుల్లో రక్షణ ఎంత..?

- పట్టించుకోము నడుపుకోండి మీ ఇష్టం
- ఉమ్మడి జిల్లాలో తరచు ప్రమాదాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

కర్నూలు బస్సు ఘటన మరువకముందే మార్కాపురంలో గురువారం జరిగిన ప్రమాదం అందరిని వణికించింది. నిబంధనలు పాటించకపోవడం, కండీషన్ లేనటువంటి బస్సును నడపటం, తగిన తర్ఫీదు లేని వారికి స్టీరింగ్ అప్పగించడం వెరసి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గత రెండేళ్లలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనూ ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, వైజాగ్, తదితర సుదూర ప్రాంతాలకు ప్రతి రోజు సుమారు 300 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి పది దాటితే జాతీయ రహదారులపై ఇవి దూకుడుగా ప్రయాణిస్తూ కనిపిస్తుంటాయి. ప్రైవేటు బస్సుల్లో చాలా వరకు స్లీపర్ తరహావే ఉన్నాయి. తక్కువ సమయంలో గమ్యం స్థానాలకు చేరాలనే ఉద్దేశంతో వేగంగా వెళ్తుంటాయి. కొన్ని బస్సులు ఒంగోలులో అర్ధరాత్రి 12గంటలకు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుకు బయలుదేరుతాయి. తెల్లవారుజామున 5గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటాయి. అంటే ఎంత వేగంతో వెళ్తున్నారో అర్థం



చేసుకోవచ్చు. పైగా వీటిల్లో అధిక లగేజి రవాణా చేస్తుంటారు. ఏ చిన్న ప్రమాదం చోటు చేసుకున్నా త్వరగా మండే స్వభావం కలిగిన సామాగ్రితో ప్రాణనష్టం చోటు చేసుకుంటుంది. ప్రయాణికుల భద్రతతో ముడిపడిన అంశమైనందున బస్సులను తరచు తనిఖీ చేస్తే లోపాలు వెలుగుచూసే వీలుంటుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆ పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రమాదాలు చోటుచేసుకుంటేనే అధికారులు కదులుతారు. లేకుంటే వాటిపై కన్నెత్తి చూడరు. కొన్ని నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా పట్టించుకోరు. ప్రయాణికులు ఫిర్యాదులు చేస్తున్నా చర్యలు తీసుకోరు. కొంత మంది డ్రైవర్లకు హెవీ డ్రైవింగ్ లైసెన్సు లేకపోయినప్పటికి, కాలం చెల్లిపోయినప్పటికి నడుపుతున్నారు. కొన్ని బస్సులకు సరైన పత్రాలు ఉండవు. కర్నూలు ఘటన తరువాత బస్సుల్లో అత్యవసర ద్వారాలు ఇతర ఏర్పాట్లపై అధికారులు తనిఖీలు చేసి సరి చేశారు. స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు ప్రాణనష్టం ఉంటుంది. బెర్త్‌లో నిద్రించడం, కొందరు పై బెర్త్‌లో ఉండడంతో నిద్రమత్తులో నుంచి బయటకు వచ్చి అత్యవసర ద్వారం గమనించే సరికి ధ్వంసం జరిగిపోతుంది. సిట్టింగ్ బస్సుల్లో బయటపడేందుకు అవకాశాలు ఎక్కువ అని రవాణా శాఖ అధికారులు తెలుపుతున్నారు. తనిఖీలు నిరంతరం సాగాలి. డ్రైవర్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయాలి. పోలీసు, ఎక్సైజ్ శాఖలతో రవాణా శాఖ తనిఖీలు చేయడం వల్ల అన్ని ఉల్లంఘనలను అరికట్టవచ్చని ఇటీవల జరిగిన సంఘటన బట్టితెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రవాణా శాఖ అధికారులు నిరంతరం ప్రైవేటు వాహనాలు తనిఖీలు చేయాలని జిల్లా ప్రజానీకం కోరుతుంది.

## శానిటరీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ సిబ్బందికి, స్థానికులపై చర్యలకు ఆదేశం





**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ మరియు ఒంగోలు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పి. రాజా బాబు ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న శానిటరీ పనులను ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా, శానిటేషన్ గురించి పాజిటివ్ పబ్లిక్ పెరిసెప్షన్ లో ఎక్కువ నెగిటివిటీ ఉన్న ప్రాంతాలైన బొల్లినేని వారి పాలెం మరియు చెరువుకొమ్ము పాలెం లో పర్యటించారు.బొల్లినేని వారి పాలెం లో చెత్త రోడ్ పై పడి ఉండటాన్ని గమనించి సంబంధిత సచివాలయ సెక్రటరీ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బొల్లినేనివారి పాలెం సచివాలయం అత్యధికంగా 71.25 నెగిటివిటీ ఉంది అని ఇలా చెత్తను రోడ్ పైన నుంచి తీయకుండా ఉంటే అందరూ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొంటాము అని జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక స్పెషల్ ఆఫీసర్ హెచ్చరించారు. అలానే సంబంధిత సచివాలయ సెక్రటరీ కి మెమో ఇవ్వవల్సినిదిగా కమీషనర్ కి ఆదేశాలు ఇచ్చారు. తరువాత సచివాలయ పరిధిలో పర్యటించి అక్కడ ప్రజలతో సానిటేషన్ వారి పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ప్రతిరోజూ సానిటేషన్ వారు ఇంటివద్దకు వచ్చి చెత్తను సేకరిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. అలానే అక్కడ కాలువలను పరిశీలించి అక్కడ కాలువలో నీరు పోకుండా ప్లాస్టిక్ గ్లాసులు ప్లేట్లు ఉండటం గమనించి అక్కడి మేస్త్రీని అడిగి కాలువలో పడివేసిన వారిని పిలిచి వారిపై అపరాధ రుసుమును వేయవలసినిదిగా శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్ మరియు ఒంగోలు నగరపాలక స్పెషల్ ఆఫీసర్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో 70.83 నెగిటివిటీ తో రెండో స్థానం లో ఉన్న చెరువుకొమ్ముపాలెం సచివాలయం పర్యటించారు. తరువాత అక్కడ ప్రజల్లో రోజు వారు చెత్తను సేకరిస్తున్నారు లేదో అడిగగా, రోజు రావటం లేదు అని, ప్రతి 3 రోజులకు ఒకసారి వస్తున్నారు అని చెప్పగా, స్పెషల్ ఆఫీసర్ శానిటరీ సెక్రటరీ ని పిలువగా ఆయన అక్కడ అందుబాటులో లేకునందుకు సంబంధిత శానిటరీ సెక్రటరీ ని విధుల పట్ల అలసత్వం గా ఉన్నందుకు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో 70.83 నెగిటివిటీ తో చివరి స్థానం లో ఉన్నందుకు సంబంధిత సచివాలయ శానిటరీ సెక్రటరీని వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కమీషనర్ కి ఆదేశాలు జారీచేశారు. తరువాత జిల్లా కలెక్టర్ ట్రంక్ రోడ్ లోని గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ ఎంఇతో పరిశీలించి, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కొరకు ప్రణాళిక ను సిద్ధం చెయ్యాలి అని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమలో ప్రకాశం జిల్లా కలెక్టర్, ఒంగోలు నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పి. రాజా బాబు, నగరపాలక సంస్థ కమీషనర్ కె. వెంకటేశ్వరరావు ఎం హెచ్ ఓ వైష్ణవి, సంబంధిత ప్రాంతాల శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయంలను ప్రారంభించిన ఎమ్మెల్యే బియన్

**సంతనూతలపాడు (మద్దిపాడు) మార్చి 4, ప్రభాతవార్త**



మద్దిపాడు మండలం నేలటూరు, కీర్తిపాడు, గుళ్ళపల్లి, గ్రామాల్లో స్వర్ణ గ్రామ కార్యాలయములను, రైతు సేవా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములను శనివారం సాయంత్రం సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ ప్రారంభించారు. తదుపరి మద్దిపాడు మండలంలోని గాజుల పాలెంలో ఆరో ప్లాంట్ ను ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు ఎమ్మెల్యే విజయకుమార్ కు ఘన స్వాగతం పలికి సత్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సం క్షేమం ముందంజలో ఉన్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముమ్మర అభివృద్ధి చెందుతున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. అమరా వతి రాజధానికి లోకసభ, రాజ్య సభలు, చట్టబద్ధత కల్పించడం ఎంతో హర్షనీయమని ఆయన ఈ సందర్భం గా వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా సారథ్యంలో అమరావతికి చట్టబద్ధత లభించిందన్నారు.



ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో మండల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, ఎంపీడీవో. వి.జ్యోతి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షులు మండవ జయంతి బాబు, మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు అలియాస్ పి.ఎస్.ఆర్. టిడిపి నాయకులు దుంపా కృష్ణమోహన్ రెడ్డి, అనిల్, భవాని, వరప్రసాద్ ఆర్ వెంకటేశ్వర్లు, రాము, ఎం. రాఘవ, సుబ్బారెడ్డి, రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆదేశం.. గొట్టిపాటి లక్ష్మీ దిశానిర్దేశం

- అమరావతి విజయం వెలుగుల జాతరగా ఆవుల మంద
- ఎంపీడీవో సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు

**కురిచేడు, ప్రభాతవార్త**

అమరావతి రాజధాని చట్టబద్ధతకు పార్లమెంట్ ఆమోదం లభించడంతో ప్రజల్లో ఉత్సాహం ఉప్పొంగుతుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాలతో సంబరాలు గ్రామాగ్రామాన విస్తరించాయి. అమరా వతి విజయం ప్రతి ఇంట వెలుగుల రూపంలో ప్రతిఫలించాలి అన్న గొట్టిపాటి లక్ష్మి పిలుపుతో శనివారం దర్శి నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటిలో దీపాలు వెలిగించే కార్యక్రమం చేపట్టగ, ఆదివారం ప్రతి గడప ముందర రంగోలి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో కురిచేడు మండలంలోని ఆవులమంద గ్రామం కొత్తూరులో శనివారం దీపాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో పి.హెచ్. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని తమ ఇళ్లలో దీపాలు వెలిగించారు. గ్రామం మొత్తం ఒకే తాటిపైకి వచ్చి వెలుగులతో కళకళలాడుతూ అమరావతి విజయాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమం కేవలం సంబరమే కాకుండా, ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి గడపలో వెలిగిన దీపం అమరావతి ఆశయానికి అంకితమైందని భావోద్వేగంగా స్పందించారు. దర్శి నియోజకవర్గం అంతా ఒకే స్వరంతో అమరావతి విజయాన్ని ఘనంగా చాటుకుంటున్న నేపథ్యంలో ఈ సంబరాలు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించబడుతున్నాయని టిడిపి వర్గాలు పేర్కొంటున్నాయి.



## జూన్‌లో పెట్టుబడిదారుల సదస్సు: కలెక్టర్



**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**

జిల్లాలో పారిశ్రామికీకరణను మరింత వేగవంతం చేసేలా అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. జూన్ నెలాఖరులో ఈ దిశగా పెట్టుబడి దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. దీనికోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు శనివారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అందుబాటులో ఉన్న భూములు, ఇతర వనరులను గుర్తించడంతోపాటు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను పెట్టుబడిదారులకు వివరించేలా ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణపై సెంచూరియన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకున్నందున ఈ సదస్సును విజయవంతం చేసేలా ఆ యూనివర్సిటీని కూడా సంప్రదించాలని చెప్పారు. వివిధ రంగాలలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్న పెట్టుబడిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

## న్యాయాధికారిగా ఎంపికైన నల్లూరి గౌతమిని అభినందించిన పూర్వ విద్యార్థులు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




మాంటిస్సోరి స్కూల్ పూర్వ విద్యార్థిని నల్లూరి గౌతమి జూనియర్ సివిల్ న్యాయాధికారిగా ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా మాంటిస్సోరి స్కూల్ నందు ఏర్పాటుచేసిన అభినందన సభలో కరెస్పాండెంట్ ప్రకాష్ బాబు డైరెక్టర్ శబరీనాథ్ ప్రిన్సిపాల్ నూరుద్దీన్ అభినందించారు పదవతతగతిలో 10 కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన గౌతమి అనంతరం హైదరాబాద్ లోని ఎన్ టీ ఆర్ ట్రస్ట్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ర్యాంక్ సాధించి హెచ్ ఈ సి గ్రూప్ తో అక్కడ ఇంటర్ చదివి జాతీయస్థాయి న్యాయ కళాశాలల ఎంపిక పరీక్షలో ర్యాంక్ సాధించి విశాఖపట్నం లోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ కళాశాలలో 5 సంవస్సరాల కాలవ్యవధి గల న్యాయవాద పట్టాను సాధించింది అనంతర ఒంగోలు బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగ పనిచేస్తూ ఈ విజయాన్ని సాధించింది సివిల్స్ పరీక్షలే ధ్యేయం అని దానికోసమే తాను ఎన్ టి ర్ ట్రస్ట్ కాలేజీ ని ఎంపికచేసుకొన్నానని ఉన్నత లక్ష్యానికి పునాదులు వేసిన మాంటిస్సోరి స్కూల్ ను తానెప్పుడూ మర్చిపోలేనని గౌతమి తెలియచేసారు న్యాయాధికారిగా ఉత్తమ సేవలు అందించాలని మరిన్ని ఉన్నత లక్ష్యాలకు చేరి దేశానికి సేవలందించాలి కరెస్పాండెంట్ ప్రకాష్ అభినందించారు

6_6.qxd 4/5/2026 12:30 AM Page 1



# అద్దంకి వైసీపీలో ముసలం

**- రాజీనామాల బాట పడుతున్న కన్వీనర్లు**



**బల్లికురవ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
అద్దంకి వైసీపీలో ముసలం ఆరంభమైంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జి వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో పార్టీలో కొనసాగుతున్న మండల పార్టీ అధ్యక్షులు రాజీనామా బాట పట్టారు. ముందుగా సంతమాగులూరు మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు శనివారం తన రాజీనామాను ప్రకటించారు. మరో రెండు రోజుల్లో బల్లికురవ మండల పార్టీ అధ్యక్షులు దేవినేని కృష్ణబాబు, పంగులూరు మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావులు నాగేశ్వరరావు బాటలోనే పయనించనున్నట్లు తెలిసింది. అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గత అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన చిన్న హనీమిరెడ్డి హయాంలో వీరు ఎంపికయ్యారు.సుదీర్ఘకాలం సొంత నిధులు వెచ్చిస్తూ మండల పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పెరిగిపోవడం, అలాంటి వారికి నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దతు పలుకుతుండడంతో కన్వీనర్లు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ఇప్పటికే మూడు వర్గాలుగా ఉన్న అద్దంకి నియోజకవర్గం వైసీపీలో కొత్తగా నాలుగో వర్గం కూడా తయారు కానుంది. అద్దంకి నియోజకవర్గం వైసీపీలో అసలు ఏం జరుగుతుందో తెలియక క్షేత్ర స్థాయి కార్యకర్తలు అయోమయం పరిస్థితిలో ఉన్నారు.

## మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతుల ధర్నా



**మార్టూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మొక్కజొన్నకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ గంగయ్య మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదనవ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనేక్వింటాకు రూ.2,400 చెల్లించి పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**మార్టూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
ఇన్నవీల్ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో రాజుపాలెం శాంతినగర్ వాస్తవ్యులు కి.శే శాఖమూరి మదన్ మోహన్‌రావు జ్ఞాపకార్థం వారి భార్య స్వరాజ్య లక్ష్మీ కుమారులు సుధాకర్ సతీష్‌లచే స్థానిక అమ్మ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు జాష్టి అనురాధ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుసార్లు ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా వృద్ధులకు అన్నదానం జరిపిస్తున్న క్లబ్ వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థికి సన్మానం

**- జిఎఫ్ఎల్ఎన్ ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన గౌరవం**



**గిద్దలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో 2వ తరగతికి చెందిన విద్యార్థి కే వెంకట విహాంత్ జిల్లాలో తృతీయ స్థానం సాధించి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా విద్యార్థిని, అతని తల్లిదండ్రులను పాఠశాల వేదికపై ఘనంగా సన్మానించారు. అదేవిధంగా, జిఎఫ్ఎల్ఎన్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన చీతిరాల వీరబ్రహ్మం గారిని ఎంఈఓ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, గిద్దలూరులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం సిద్ధేశ్వరశర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పాఠశాలలో అడ్మిషన్లు పెరగడానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని కోరారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ పిల్లవాడు జిల్లాస్థాయిలో విజేతగా నిలవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత మంది పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాజీ ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి



**సంతనూతలపాడు, ఏప్రిల్4 ,ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల 30 నిమిషాలకు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 118వజయంతి వేడుకలు జరగనున్నట్లు సంతనూతలపాడు మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపికృష్ణ శనివారం నాడు సంతనూతలపాడు టీడీపీ కార్యాలయంలో జరిగిన మండల ఎస్సీ సెల్ సమావేశంలో మాట్లాడారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు గోపికృష్ణ పేర్కొన్నారు. మండలంలోని టీడీపీ నాయకులు , ఎస్సీ సెల్ నేతలు ఈ జగ్గీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని దీన్ని జయప్రదం చేయాల్సిందిగా గోపికృష్ణ తదితులు కోరారు. ఈ సమావేశంలో మండల టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన క్యాదర్శి వంకాయలపాటి కోటేశ్వరరావు,గుమ్మలంపాడు సొసైటీడైరక్టర్ టి.నరసింహారావు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు కోతి కోటేశ్వరరావు, అట్లూరిఅశోక్, పాలపర్తి శ్రీనివాసరావు, ఎడ్లూరి నాగరాజు,మార్పుడి అంజయ్య, ఎస్.కొండలరావు, వి.స్వామిరాజు,అడ్డగబొట్టు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు ఎస్సీ సెల్ నేతలు జోహార్లు అర్పించారు.

## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని కోరుతూ మద్దిపాడులో వైసీపీ ఆధ్వర్యంలో నిరసన



**సంతనూతలపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలని మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మద్దిపాడు కేంద్రంలో మాజీ మంత్రి వైసీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నేతలు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమల పవిత్రను కాపాడాలని కోరుతూ మద్దిపాడులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలపవిత్రతను దెబ్బతీసిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలని మాజీ మంత్రి నాగార్జున ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు ఎంపీపీ వి.అరుణ కోటిరెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఎం.సంజీవరావు, నాగులుప్పలపాడు మండల వైసీపీ అధ్యక్షులు పి.శ్రీమన్నారాయణ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాదడుగు రాజీవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ డి.వినోద్ కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి జి.రవి, మద్దిపాడు మండల బీసీ సెల్ అధ్యక్షులు మద్దా లక్ష్మీ నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నాదెళ్ల మహేష్, రాష్ట్ర వికలాంగుల విభాగం జాయింట్ సెక్రటరీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి కాకర్ల వెంకటేష్, మండల కల్చర్ వింగ్ అధ్యక్షుడు ఏ.ప్రభుదాసు, వైసీపీ నాయకులు పొదిలి మస్తాన్‌బాబు, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్, తాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**- సంతనూతలపాడు స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి**



**సంతనూతలపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
సంతనూతలపాడులో ముఖ్యంగా శానిటేషన్, తాగునీటిపై నడుం బిగించాలని తహసీల్దార్, సంతనూతలపాడు స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎల్ నారాయణరెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి మాట్లాడారు. గ్రామంలో ఉపాధి పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు. పనులకు ఉపాధి కూలీలు వచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సంతనూతలపాడులో నేటి వరకు 52 శాతం మేరకు 40 లక్షల రూపాయలు హౌస్‌టాక్స్ కలెక్షన్ వసూళ్లు అయినట్లు స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి వెల్లడించారు. ప్రస్తుత సంవత్సరానికి 68 లక్షల రూపాయలు, పాత బకాయిలు 42 లక్షలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. మిగిలిన పన్నుల శాతాన్ని కూడా వాసూళ్లకు నడుంబిగించాలని స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి సిబ్బందిని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, బిల్ కలెక్టర్ పి.బాబురావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అందరికీ ఉపయోగపడే ప్రజాస్వామ్య కార్యక్రమం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ**



**గిద్దలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియఅందరికీ ఉపయోగపడే ప్రజాస్వామ్య కార్యక్రమమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ పేర్కొన్నారు. గిద్దలూరులోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీజిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి 20సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందన్నారు. 2002,2004 సంవత్సరాల ఓటరు జాబితాలను ఆధారంగా తీసుకొని ఈ సవరణ జరుగుతోందని వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, నివాసం మారిన వారి వివరాల సవరణ వంటి అంశాలు ఈ ప్రక్రియలో భాగమని తెలిపారు. ఇది ఏ మతం లేదా కులానికి సంబంధించిన కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడికి సంబంధించిన ప్రక్రియ అని స్పష్టం చేశారు. ముఖ్యంగా యువత ఓటర్లను కుటుంబ నివాస ఆధారంగా నమోదు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు రూరల్ అధ్యక్షులుకె.వెంకటేశ్వర్‌రెడ్డి, రాచర్ల మండలఅధ్యక్షులు మహేష్,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసీ జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయండి

**- నియోజకవర్గం అధ్యక్షులు పాలపర్తి మస్తాన్‌రావు**



**పామూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలో శనివారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మార్కాపురం జిల్లా ప్రథమ మహసభ ఈనెల 8వ తేదీన కనిగిరి పట్టణంలో జరుగుతున్న సందర్భంగా ఏఐటీయుసీ అనుబంధ సంఘాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయుసీ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు పాలపర్తి మస్తాన్‌రావు పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాలపర్తి మస్తాన్ రావు మాట్లాడుతూ కార్మికు హక్కుల కోసం భవిష్యత్తు ఉద్యమాల కోసం కార్యచరణ రూపొందించుకునే క్రమంలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని మార్కాపురం జిల్లాలో ఏఐటీయుసీని మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ మహాసభలు దోహదం కానున్నాయన్నాఉ. కాబట్టి సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక సంఘాలు నాయకులు, కార్మికులు తప్పనిసరిగా ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని పాలపర్తి మస్తాన్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రాల సుబ్బారావు, ఇర్రి రమణారెడ్డి, పలు కార్మిక సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### హరిబాబు, శారద దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దారపనేని



**పామూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవ్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో దారపనేని హరిబాబు, శారద దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని హరిబాబు, శారద దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జన్మభూమి తూర్పు కోడిగుడ్లపాడులో స్వగృహాన్ని నిర్మించడం ఆనందదాయకమని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో దారపనేని కేశవులు, సత్యవతి దంపతులు, తిరవీధి కేశవులు, బుజ్జమ్మ దంపతులు, దారపనేని కృష్ణ, సునీత, కుమారుడు జగదీష్ కుటుంబ సభ్యులు, దంపతులు, తిరివీధి జనార్ధన్‌రావు, తిరివీధి కృష్ణమూర్తి, ముకుందరావు, దారపనేని కామేశ్వరరావు, దారపనేని అంకయ్య, గిరిబాబు, కార్తీక్, దారపనేని పాపారావు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తిరివీధి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన కనిగిరి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాలపర్తి



**పామూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును కనిగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు శనివారం నాడు క్యాంపు కార్యాలయంలో కలిసి నూతనంగా ఏర్పడ్డ మార్కాపురం జిల్లాలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చుక్కల భూముల సమస్యలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. ఫ్రీ ఓల్డ్ భూములు కూడా త్వరలో పరిష్కార మార్గం చూపాలని కోరారు. జేసీని కలిసిన వారిలో యువ నాయకుడు పాలపర్తి జగదీష్ నాయుడు ఉన్నారు.

## కేసరి వారి ఓనీల వేడుకలో పాల్గొన్న దద్దాల



**వెలిగండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మండలంలోని పందువ నాగులవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు కేసరి వెంకటెడ్డి- సావిత్రిల కుమార్తె వెంకట అనన్య రెడ్డి ఓనీల వేడుకలో కనిగిరి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, కాకర్ల వెంకటేశ్వర్లు, కుప్పనబోయిన వెంకటరామయ్య, శ్యామల ప్రసాద్‌రెడ్డి, ముక్క వెంకటేశ్వరరెడ్డి, ముక్కు వేణుగోపాల్‌రెడ్డి, పోల్లా సుబ్రహ్మణ్యం, కేసరి వెంకట నారాయణరెడ్డి, కేసరి శ్రీనివాస్‌రెడ్డి, కటుకూరి చిన్న పేరయ్య, గంజి రవీంద్రారెడ్డి, దిబ్బమడుగు గురవయ్య, కొల్లుబోయిన గురవయ్య, గంజి సుబ్బారెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు వైసీపీ ఆర్థిక సహాయం



**వెలిగండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం సమీపంలోని రాయవం వద్ద చోటు చేసుకున్న బస్సు ప్రమాద బాధితులకు వైసీపీ అండగా ఉంటుందని వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రమాదంలో మృతి చెందిన మండలం లోని చోడవరం గ్రామానికి చెందిన పొదిలి మహేంద్ర కుటుంబానికి శనివారం వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్ లక్ష రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్ర కుటుంబానికి సానుభూతిని తెలియజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన కుమ్మరికుంట అబ్రహం, రామచంద్రపు ప్రవీణ్‌లను పరామర్శించి వైద్య ఖర్చులను నిమిత్తం వారిరువురు చెరో పది వేలు రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం,ఎలికా నారాయణ,కాకర్ల వెంకటేశ్వర్లు, కుప్పనబోయిన వెంకటరామయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**వెలిగండ్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
శనివారం మండలంలోని పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక మండల పార్టీ కార్యాలయంలోమండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవం గ్రామ పార్టీ అధ్యక్షులు రావి గురుస్వామి, మండల విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు చందా కాశిరెడ్డి, టీడీపీ నాయకులు పాప కోటిరెడ్డి, కొండు శ్రీనివాసులు, కామిరెడ్డి పుల్లారెడ్డి, గుంటక నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల మైనంపాడు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం నాడు జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు. ప్రతి రోజు పనికి రావాలని ఉపాధి కూలీలకు ఎంపీడీవో సురేష్‌బాబు అవగాహన కల్పించారు. టార్గెట్ ప్రకారం పనులు చేయించాలన్నారు. ఎంఐ ట్యాంకులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

## గంగాభవానీ అమ్మవారికి రూ.7.62 లక్షల ఆదాయం



**తాళ్లూరు, ఏప్రిల్ 4,ప్రభాతవార్త**
గుంటిగంగ లోని గంగా భవానీ అమ్మవారి 101 వార్షికోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన తిరునాళ్లకు రూ. 7,62,806 ఆదాయం వచ్చిందని ఈవో నర్రా నారాయణరెడ్డి తెలిపారు.ఈ మేరకు భక్తులు సమర్పించిన కానుకలను శనివారం బయటకు తీసి లెక్కించారు.దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ జి. అనంత సత్యనారాయణ పర్యవేక్షణలో దేవాలయ ట్రస్టీ,పలువురు పెద్దలు, ప్రముఖుల సమక్షంలో బహిరంగంగా లెక్కించారు.ఆలయ ఛైర్మన్‌సానె సురేష్,ఆర్‌ఏ కె. ప్రసాదు,గ్రామ పెద్దలు ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.చిరంజీవి,పూజారులు కామేశ్వరరావు, బాలరాజు, విజయ లక్ష్మి,సిబ్బంది, సేవా మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నలూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ పుల్లారావు ఒక ప్రకటనలో కోరారు. 6వ తేదీ సోమవారము ఒంగోలులోని కలెక్టరు కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పిజిఆర్ఎస్ రెవెన్యూక్లినిక్‌లకుసంబంధించి డివిజన్‌స్థాయిలోఅదేవిధంగా మండలస్థాయిలో కూడా నిర్వహిస్తారన్నారు. కనుక అర్జీదారులు వారి సమస్యలకు సంబంధించి మండలస్థాయిలో,డివిజన్ స్థాయిలోను రెవిన్యూ క్లినిక్ నందు అర్జీలు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

### బాబు జగజ్జీవన్‌రావ్ ఆశయాలను ఆలోచనలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

**- ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి**




**ఒంగోలు ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నందు బాబు జగజీవన్‌రావ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.సోమశేఖర ఉపన్యసిస్తూ జగజ్జీవన్ రావ్ గొప్ప పరిపాలన దక్షుడని ఇండియా ఉప ప్రధానిగా సేవలు అందించారని ఒక నిరుపేద దళిత కుటుంబం నుంచి అంచలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులు అధిరోహించారని పేర్కొన్నారు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ప్రసంగిస్తూ బాబు జగజీవన్ రావు బీహార్ నుండి ఏకతాటిగా 30 సంవత్సరాలు వివిధ క్యాబినెట్ పదవులు అధిరోహించారని ఇండియాకు రక్షణ శాఖ మంత్రిగాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండి హరిత విప్లవం సాధించి ఆహార నిలువలు ఇండియాలో పెంచి కరువు నివారించారని పేర్కొన్నారు ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడొచ్చు స్వాతంత్ర్య సమరయోధునిగా రాజనీతిఘ్నుగా దీర్ఘకాలం కేంద్రమంత్రిగా ఛాంపియన్ ఆఫ్ డిప్రెసెడు క్లాస్‌గా పేరొందరు విశ్వవిద్యాలయ డీన్ సి డి సి డాక్టర్ కేవీఎన్‌రాజు మాట్లాడుతూ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి అని దేశంలో గర్వించదగిన జాతీయ నాయకుడని సమాజంలో ఇప్పటికీ వివక్షతకు గురి అవుతున్నారని నాగరికత సమాజంలో జగజ్జీవన్‌రావు ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక అసమానతల నిర్మూలనకు కృషి చేశారని అణగారిన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిరంతరం కృషి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు

## మాలకొండలో భ్రమరాంబిక సేవాసమితి బృందం

**- ఆసక్తిగా మారిన తిలకదారణ కార్యక్రమం**

**- శనివారం ఆదాయం రూ.8.5 లక్షలు**



**కందుకూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సేవలో శనివారం చీరాలకు చెందిన శ్రీ భ్రమరాంబిక సేవాసమితి బృందం పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఆలయకమీషనర్ అనుమతి మేరకు సమితి ఫౌండర్ ఎం.మహాలక్ష్మి ఆధ్వర్యంలో వివిధప్రాంతాల నుంచి సుమారు 68మంది సభ్యులు పాల్గొన్నారు.వీరంతా దర్శన క్యూలైన్ నియంత్రణ, మంచినీరు సరఫరా,అన్నప్రసాదసేవ తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ఆసక్తిగా మారిన తిలకధారణ :**
ప్రధానంగా మాలకొండలో హైందవ సంస్కృతిలో బాగంగా భక్తులకు తిలకధారణ కార్యక్రమం చేపట్టారు. ఇది భక్తులకు ఎంతో సంతోషాన్ని కలిగించడం గమనార్హం.గతంలో ఈ కార్యక్రమం మొక్కుబడిగా అరకొరగా సాగేది. తాజాగా ఈ సేవాబృందం చేపట్టిన తిలకధారణ భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ బృందం సేవలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

**ఆదాయం రూ.8.5 లక్షలు**
శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించారు.తద్వారా స్వామివారికి రూ.8,47,056లు ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీశంకర్,నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.అష్టోత్తర పూజల వలన రూ.7,900లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.20,880లు,వివాహాలు వలన రూ.5,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన 36,550లు,వాహనపూజల వలన రూ.3,840లు,స్థలపురాణం రూ.400 లు,రూములు అద్దెలు 26,070లు కవర్లు రూ.9,000లు, ప్రత్యేకదర్శనం రూ.3,30,700 లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.540లు,రూముల అద్దెలు రూ.34,910లు,కవర్లు అమ్మకం వలన రూ.8,670లు, అన్నదానం నిమిత్తం రూ.1,31,705లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,59,895లు,విరాళాలు వలన రూ.15,116లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలి

**- కందుకూరులో వైసీపీ నేతల పూజలు**




**కందుకూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని పలువురు కందుకూరు వైసీపీ నేతలు జనార్ధనస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. తద్వారా ఈ రాష్ట్రంలో సుపరిపాలనకు తెరతీయాలని ఆలయంలో గల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు.స్థానిక వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వహకులు పేర్కొన్నారు.చంద్రబాబు చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదన్నారు.ఉద్దేశపూర్వకంగానే తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారన్నారని ఆరోపించారు.పరాయి మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన కళంకతుడు బీఆర్ నాయుడును వెంటనే పదవీక్షితుడిని చేయాలన్నారు.అసభ్యప్రవర్తనకు సంబందించిన సదరు మహిళ ముందుగానే చంద్రబాబుకు లేఖ రాసినప్పటికీ ఆ లేఖను పట్టించుకోలేదన్నారు.అనంతరం ఆడియోవీడియోలు ద్వారా దొరికిపోయిన కళంకతుడిని పవిత్రదేవాలయంలో కొనసాగించడంహైందవదర్మానికి సిగ్గుచేటన్నారు.ప్రత్యక్షంగా తెలిసిన ఆయననూ వెంటపెట్టుకొని తిరుగుతున్నారని ఆక్షేపించారు.తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో స్వామివారి మహిమతో తగిన మూల్యం చెల్లిస్తారన్నారు.మహిళల జోలికొస్తే అదే చివరి రోజు అంటూ పత్రికాప్రకటనల ద్వారా ప్రగల్బాలు పలికే చంద్రబాబుకు బి.ఆర్ నాయుడు వేరే మహిళతో తప్పుగా ప్రవర్తిస్తూ దొరికిన వీడియోలు కనపడలేదా అని ప్రశ్నించారు.టీటీడీ పవిత్రతను పరువు ప్రతిష్టల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గంగపాలు చేస్తున్నారు. దారుణంగా దెబ్బతీస్తున్నారు.టీటీడీ పవిత్రను కాపాడుతానంటునూ భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపద్యంలో చంద్రబాబుకు బి.ఆర్ నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ తోకల కొండయ్య,ఉప్పుటూరి నాగేశ్వరరావు, అప్పనబోయిన రాజేష్,సీనియర్ నేతలు గణేశం గంగిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య,జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర ఇంటలెక్చువల్ సెక్రటరీ రావుల గోపాల్, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, కందుకూరు నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రటరీ గేరా మనోహర్, జిల్లా సెక్రటరీ చీమల రాజా, జిల్లా మున్సిపల్ వింగ్ సెక్రటరీ నగ్గల నారయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని గోపి,ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ చనమాల కోటేశ్వరరావు, చింతలపూడి సురేష్,షేక్ రెహమాన్ షేక్ రహీం,కొచ్చర్ల మాల్యాద్రి, శ్రీరామ్ కుమారస్వామి,పెయ్యల రమణయ్య, కందుకూరు శ్రీనివాస దీక్షితులు,నెల్లూరు జిల్లాసోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డంరెడ్డి మదన్మోహన్‌రెడ్డి, దగ్గు మాటి కళ్యాణ్,సుందర్‌రావు,హరిబాబు,షేక్‌ఆదాంబ్బి,వరలక్ష్మి తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

mrk-7_mrk-7.qxd 4/5/2026 12:53 AM Page 1



# మార్కాపురం వార్త

## కేజీబీవీ పాఠశాలపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**మార్కాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ ) పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదటగా పాఠశాల వంటశాలను పరిశీలించిన ఆయన, విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేస్తూ, బాలికలకు శుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని, ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. తదనంతరం పాఠశాల ఆవరణలో తిరుగుతూ తరగతి గదులను సందర్శించిన ఎమ్మెల్యే, విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసంపై ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. చదువుపై ఆసక్తి చూపుతున్న బాలికలను అభినందిస్తూ, కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో మంచి ఉద్యోగాలు సాధించాలని ప్రోత్సహించారు. పాఠశాల నిర్వహణ, శుభ్రత, విద్యా ప్రమాణాలపై నిరంతరం దృష్టి సారించాలని సిబ్బందికి ఆయన సూచించారు.

## తిరుమల పవిత్రత కోసం వైసీపీ ఆందోళన

**- టీటీడీ చైర్మన్ తొలగింపునకు డిమాండ్**



**మార్కాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
తిరుమల పవిత్రతను కాపాడాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కాపురం పట్టణంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. వివాదాస్పద వ్యక్తిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ నాయుడును వెంటనే టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి విశేష పూజలు చేసి, అనంతరం తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర స్థానంలో వివాదాస్పద వ్యక్తులు కొనసాగడం ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. బి.ఆర్.నాయుడును వెంటనే ఆ పదవి నుండి తప్పించి, తిరుమల మహిమను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. స్వామివారి పవిత్రత విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవు

**- జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్**



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్ హెచ్చరించారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై శనివారం నిర్వహించిన ప్రజావేదికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత ఏడాది పనులపై సామాజిక తనిఖీలో మండలంలోని కొన్ని గ్రామాల్లో కొలతల్లో చిన్న చిన్న తేడాలు ఉన్నట్లు సామాజిక తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పిడి జోసెఫ్ టెక్నికల్ అసిస్టెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపీవోతో పాటు సిబ్బంది పనితీరులో మార్పు తీసుకురావాలని సూచించారు.

## కలెక్టర్ విజయ సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన నందం శేఖర్



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాకు నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన విజయ సునీతను అఖిల భారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు నందంశేఖర్ శనివారం ఆమె కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలసి దృశ్యాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు తొలి మహిళ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించడం ఈ జిల్లాకు శుభపరిణామం అని కొనియాడారు. అభివృద్ధికి నోచుకోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం దశాబ్దాల కాలం నుండి అనేక పోరాటాల ఫలితంగా జిల్లా ఏర్పడిందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కలెక్టర్ను కలిసిన వారిలో శేఖర్తో పాటు మూల జోర్జస్, అక్కల వెంకటేశ్వర్లు, గొట్టేముక్కల శ్రీనివాసులు, బద్దెపూడి డేవిడ్ రాజు, బళ్లాని రమణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ సుబ్బారావుకు ఘన సత్కారం



**మార్కాపురం టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం మండలం, రాయవరం గ్రామం, మెడికల్ కాలేజ్ సమీపంలో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో బాధితులను రక్షించే ప్రయత్నంలో అత్యంత చొరవ చూపిన సీఐ సుబ్బారావునుస్థానిక బీజేపీ నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ మైనార్టీఉపాధ్యక్షురాలు షేక్షబానా మాట్లాడుతూ ప్రమాద సమయంలో ప్రాణాలకు తెగించి బాధితులను రక్షించేందుకు సీఐ చూపిన చొరవ అభినందనీయమన్నారు.బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ అత్యవసర సమయంలో సిఐ సుబ్బారావు చూపిన ధైర్యం, సాహసం, సేవాభావం ఇతరులకు ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్ కుమార్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్పై వ్యాఖ్యలకు ఎమ్మెల్యే ఖండన



**కందుకూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్పై వైసిపి చేస్తున్న నీచ రాజకీయాలున ఖండిస్తున్నట్లు స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సుమారు రూ.288కోట్లతో హార్బర్లో ఆధునిక మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.1250 చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా ప్రతి ఏడాది 41 వేల టన్నుల చేపలు దిగుబడి చేసేలా సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. తద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాలు ప్రయోజనం చేకూరనున్నట్లు తెలిపారు. అలాగే అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో జువ్వలదిన్నె వేగంగా అభివృద్ధి చెందుబోతుందన్నారు.దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాలను పెంచేందుకు 45 కోట్ల పెట్టుబడితో దేశీయరక్షణసామర్ద్యాలు పెంచుతున్నట్లు తెలిపారు. తద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు.పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానాన్ని అర్థం చేసుకోలేని జగన్మోహన్ రెడ్డి, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో నీచంగా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల అధికారంలో ఒక హార్బర్ నిర్మాణాన్ని కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకు రాలేదని నాగేశ్వరరావు విమర్శించారు.

## మాలకొండను సందర్శించిన ఐజీ రవికుమార్



**కందుకూరు ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని శనివారం అ.ప్ర.స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖఇన్స్పెక్టర్ జనరల్ రవికుమార్ సతీసమేతంగా దర్శించారు. ఆలయ ప్రదానార్చకులు గౌరీ శంకర్ ఐజీ దంపతులుకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహింపచేశారు.ఈ సందర్భంగా ఆయన ఆలయవిశిష్టతను స్వామివారి మహిమాన్వితను ఆలయ అదికారులును అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డీఐజీ మునిశంకర్,జాయింట్ రిజిస్ట్రార్,సబ్రిజిస్ట్రార్లు రాంబాబు, కందుకూరు సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్య,ఎస్ఎన్పాడు, శింగరాయకొండ, యర్రగొండపాలెంల సబ్ రిజిస్ట్రార్లు శ్రీనివాసరావు,రాంబాబుజోసెప్, జాపర్లతో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవికి ముందస్తు చర్యలు

**- తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి**

**- కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశాలు**





**మార్కాపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె పలు కీలక సూచనలు చేశారు.జిల్లాలో ఏఏ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందో గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సాగర్ నీటి పరిధిలో ఉన్న గ్రామాలకు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెడిపోయిన డీప్ బోర్లను వెంటనే మరమ్మతులు చేయించి, అవసరమైన చోట్ల కొత్త బోర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సమస్యలపై అధికార యంత్రాంగంఅప్రమత్తంగా ఉండి, ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈస్టర్

**- క్రైస్తవుల ఆధ్యాత్మిక ఆనందానికి ప్రతీక ఈస్టర్ పర్వదినం**



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకునే పవిత్ర పర్వదినం ఈస్టర్. సిలువ మరణం పొందిన కరుణామయుడైన యేసుక్రీస్తు మృత్యుంజయుడై లేచిన ఆదివారం రోజును(పునరుత్థాన దినం) ఈస్టర్,క్రైస్తవ మతంలో అత్యంత ముఖ్యమైన వేడుకగా భావించబడుతుంది. శుక్రవారం రోజు సిలువ వేయబడి, శనివారం సమాధి చేయబడి ఆదివారం ఏసుప్రభు పునరుత్థానమవుతాడు. ఇది క్రైస్తవులకు సంతోషకరమైన అద్భుతమైన రోజు. ఈ పునుత్థానము క్రైస్తవ విశ్వాసానికి మూల స్తంభంగా నిలుస్తూ మరణంపై విజయాన్ని, నూతన జీనాన్ని సూచిస్తుంది. ఇది క్రైస్తవ్యానికి పునాది వేసిన రోజు, శత్రువులు ఏసుప్రభు సమాధికి పెద్ద రాయి బోర్లించి క్రీస్తు చరిత్ర ముగిసిందని సంబరపడ్డారు. మిఠాయిలు పంచుకున్నారు. ఏ రాయి మూసి క్రైస్తవ్యం ముగిసింది అనుకున్నారో అదే రాయిని దేవదూత వేదికగా చేసుకుని క్రైస్తవ్యం ముగించబడలేదు. కానీ బలమైన పునాది వేయబడింది. అణచి వేసినాము అన్న వారి ఆలోచన తారుమారైంది. ఆశ్చర్యకరమైన ఎదుగుదలకు నాంది పలికింది. దేవుడు కార్యం చేస్తే దాన్ని ఎవరు నిరర్ధకం చేయగలరు. ఆయన పునరుద్ధానుడై లేచాడు. అందుకే క్రైస్తవ సువార్తికులు ఆయన మణము, సమాధి పునరుత్థానం గురించి సువార్తను ప్రకటిస్తుంటారు. సిలువలో పొందిన శ్రమలను ఆయన్ను హింసించిన వారి పట్ల కూడా దయాగుణం కలిగి వీరు ఏమి చేయుచున్నారు వీరెరుగరు. వీరిని క్షమించుము తండ్రి అని యేసు చూపిన ప్రేమ ప్రతి ఒక్కరి హృదయాలలో కలవరపెడతాయి. అందుకే క్రైస్తవులు 40 రోజుల పాటు ఉపవాస ప్రార్ధనలు జరుపుతూ ఈస్టర్ రోజు ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలతో ఉపవాసం విరమిస్తూ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి ఆనందాన్ని పంచుకుంటారు. ఈస్టర్ పండుగ ఆశ, పునర్జన్మ, శాంతి సందేశాలను ప్రపంచానికి తెలియజేస్తుంది. ఈస్టర్ సందేశం మనుషుల మధ్య ప్రేమ, క్షమ, సహనం, వంటి విలువలను పెంపొందించడానికి ప్రేరణగా నిలుస్తుంది. ఈ రోజున పాపంపై విజయం- నీతిపై జీవనం అనే ఆధ్యాత్మిక సత్యాన్ని సూచిస్తుంది. యుద్ధాలు, కష్టాల్లో కూడా ఈస్టర్ నూతన ఆశను ప్రసాదించే పండుగగా క్రైస్తవులు ఆరాధిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారు. అందుకే ఈస్టర్ పర్వదినము క్రైస్తవులకు ఒక పండుగే కాదు- అది ఆశ, విశ్వాసం, నూతన జీవానికి ప్రతీకగా నిలిచే మహత్తర ఆధ్యాత్మిక వేడుక.

## నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో ఇన్చార్జి సమీక్ష సమావేశం

**యర్రగొండపాలెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి ఎరిక్షన్బాబు శనివారం అధికారులతో బడ్జెట్ 2026-27 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పంచాయతీ స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, అంగన్వాడీ అధికారులతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్పెషల్ అధికారి ఎంవీ సత్యనారాయణ అధ్యక్షతన ఈ సమీక్షా సమావేశం జరిగింది. నియోజకవర్గంలో చేపట్టిన రహదారులు, పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సర్పంచ్ల పదవీ కాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగిసి పోవడంతో వారి స్థానంలో వచ్చిన అధికాఉలు పారిశుధ్యం, ప్రజా రోగ్యం, మురుగునీటి పారుదల, మంచినీళ్ల సరఫరాపై అశ్రద్ధ చూపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో చేపట్టాల్సిన మౌలిక పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని తానై సమావేశం నడపాల్సిన యర్రగొండపాలెం మండల అభివృద్ధి అధికారి ఈ సమావేశానికి గైర్హాజరు కావడంపై పలువురు గుసగుసలాడుకున్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**కంభం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్సమీపంలో ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. లయన్స్క్లబ్ వైస్ డిస్టిక్గవర్నర్ రావిపూడి లక్ష్మీనారాయణ,ఈ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. పేర్లి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు స్థానిక లయన్స్ క్లబ్ కోశాధికారి పేర్లీ వెంకట గుండయ్య ఆర్థిక సహాయంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు క్లబ్అధ్యక్షులు తన్నీరు బాలరంగారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ చైర్మన్ పులి శ్రీనివాస ప్రసాద్, కార్యదర్శి సిరిగిరి వెంకటరావు, కోశాధికారి గుండయ్య, సర్వీస్ ప్రోగ్రామ్స్ చైర్మన్ సయ్యద్ జాకీర్ హుస్సేన్, మెంబర్షిప్ చైర్మన్ మొగల్ మహబూబ్ బేగ్, సీనియర్ లైన్ మెంబర్లు సిహెచ్. శివశంకర్, నాదెళ్ల కేశవ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలను కాపాడండి

**- బీఆర్ నాయుడును తొలగించండి**



**యర్రగొండపాలెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడాలంటూ యర్రగొండపాలెం పట్టణంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు చైర్మన్ బీఆర్ నాయుడును వెంటనే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన వైసీపీ శ్రేణులు యర్రగొండపాలెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నుంచి రాళ్ళవాగుపాత కోత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరుమల తిరుపతి దేవస్థానం అనేది కోట్లాది మంది భక్తుల ఆరాధ్య క్షేమని, అక్కడి పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని, వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. చైర్మన్ బీఆర్ నాయుడు అశ్లీలత వ్యవహారశైలి వీడియోలు బయటకు రావడంతో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చైర్మన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగింది. తిరుమల పవిత్రతకు రక్షణ కల్పించాలి, భక్తుల విశ్వాసాలతో రాజకీయం చేయొద్దు, స్వామీ నీ కొండను నువ్వే కాపాడుకో,, గోవిందా, గోవిందా అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం యర్రగొండపాలెం పట్టణం రాళ్ళవాగు దగ్గర పాతకోట ఆవరణలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వద్ద వైసీపీ శ్రేణులు కొబ్బరికాయలు కొట్టి, పూజలు నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. వంట రూములలో మంటలు రేపే ఇలాంటి వాళ్ళు చైర్మన్లుగా కొనసాగితే భక్తుల విశ్వాసాలు దెబ్బతినే ఆస్కారం ఉందని తిరుమల పవిత్రత కాపాడాలన్నదే తమ పార్టీ లక్ష్యమని నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏకులా ముసాలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్తో పాటు నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, జిల్లా నాయకులు సూరే రమేష్, గురిజేపల్లి మాజీ సర్పంచ్ ఫిలిప్ గంగపాలెం మాజీ సర్పంచ్, రాగాల వెంకటయ్య, తమ్మడపల్లె మాజీ సర్పంచ్ ఇలాకోటి శివారెడ్డి, కరంతోట్ సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట్లలో క్వార్ట్ మైనింగ్కు వ్యతిరేకంగా రైతుల గళం

**- లీజ్ రద్దు చేయాలని సిపిఐ డిమాండ్**



**మార్కాపురం, ఏప్రిల్ 4,ప్రభాతవార్త**
కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో ఇండోసాల్ కంపెనీకి మంజూరైన వైట్ క్వార్ట్ మైనింగ్ లీజ్ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా లీజ్ ఇవ్వడం అన్యాయమని విమర్శించారు. సర్వే నం.591లోని సుమారు 170 ఎకరాల భూమిలో పేద రైతులు సాగు చేస్తుండగా, కొంత భూమి పశువుల మేతకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. సరైన సమాచారం లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారని ఆరోపించారు. మైనింగ్ వల్ల పర్యావరణం దెబ్బతినడం, రహదారులు నాశనం కావడం వంటి సమస్యలు తలెత్తుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇచ్చి, మిగిలిన భూమిని మేతభూమిగా ప్రకటించాలని సిపిఐ కోరింది. లీజ్ రద్దు చేయకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించిన నారాయణ, ఈ నెల 6న గ్రామంలో పర్యటించి రైతులతో సమావేశమవుతామని తెలిపారు.

## రంగస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల



**రాచర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి శనివారం శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారిని దర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన నారాయణ రెడ్డికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుములఅశోక్రెడ్డి ఆలయ కార్య నిర్వాహణాధికారి మల్లవరపు నాగయ్య చైర్మన్ సిద్ధం నరసింహులు తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ రంగస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఇరువురు శాసనసభ్యులకు స్వామివారి ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ అందుకు తగ్గ ఏర్పాట్లు వసతుల కల్పన భక్తుల తాకిడి చేపట్టిన చర్యలు తదితర విషయాల గురించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని అధికారులు నాయకులు సంపూర్ణంగా సహకరించారని తెలపడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాసు పుస్తకాలను పంపిణీ చేసిన ఇన్ఛార్జి తహసీల్దార్ శ్రీకాంత్



**ముండ్లమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మండలంలోని చిన్న ఉల్లగల్లు గ్రామంలో శనివారం రీసర్వే అయిన సందర్భంగా ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 590 పాస్ పుస్తకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పంపిణీ చేసిన ముండ్లమూరు ఇన్చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా కొన్ని పుస్తకాలు కొన్ని కారణాల వల్ల రావాలని వాటిని కూడా తొందరగానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## ఈ నెల 7న గంజాయిపై ర్యాలీ జయప్రదం చేయండి : ప్రిన్సిపల్

**కందుకూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
ఈనెల 7వ తేదీన కందుకూరులో గంజాయి, డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని నిర్వహిస్తున్నట్లు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు.యాంటీ డ్రగ్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే జిల్లా వ్యాప్త జన చైతన్య జీపు యాత్ర 7తేదీన కందుకూరు చేరు కుంటుందన్నారు. ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.ఇందుకు సంబందిచిన పోస్టర్ను ప్రిన్సిపల్ రవికుమార్, కళాశాల అధ్యాపకులు రాజగోపాల్, యాంటీ డ్రెస్ ఫోరం కన్వీనర్ వినోద్, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్లు ఆవిష్కరించారు.



## కన్నుల విందుగా శ్రీ రంగనాయక స్వామి వారి తెప్పోత్సవం

**-నెమలిగుండంలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించిన నెమలిగుండ్ల రంగడు**

**- భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగిన నెమలిగుండ్ల క్షేత్రం**





**రాచర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
మండలంలోని శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమం కన్నుల విందుగా జరిగింది. శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి వారుశ్రీదేవి భూదేవి సమేతంగా నెమలిగుండంలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి తెప్పోత్సవం కార్యక్రమం , దివ్యరథోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తుల గోవింద నామ స్మరణతో నెమలిగుండ్ల రంగస్వామి క్షేత్రం మార్మోగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి దేవేరుల ఉత్సవమూర్తులను లక్ష మ్మ వనం నుంచి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆలయ అధికారులు ఊరేగింపుగా గుండము వద్దకు తీసుకువచ్చారు. నెమలిగుండం చుట్టూ పోలీసులు వాలంటీర్ల బందోబస్తు నడుమ తెప్పవాహనంపై స్వామివారు శ్రీదేవి భూదేవి సమేతుడై ఆసీనులయ్యారు. ఆలయ అర్చకులు ఉత్సవ ఉభయ దాతలు దేవదాయ ధర్మదాయ అధికార గ్ననతో నెమలి గుండమంతా కలిసి బ్రహ్మోత్సవ బడలిక తీర్చుకున్నట్లుగా గుండంలో విహరించారు సాయంత్రం లక్ష మ్మవనం ప్రాంగణంలో ప్రత్యేక తేరుపై సేదతీరి రథోత్సవంలో భక్తులకు అభయహస్తం చూపి ఆశీస్సులు అందించారు. తెప్పోత్సవం రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు భక్తులు అధిక సంఖ్యలో హాజరవడంతో వారిని కట్టడి చేయడం కష్టంతో కూడుకున్న పని అయినా అటు అధికారులు ఇటు పోలీసులు ఎంతో సహనంతో స్వామివారిని దర్శించుకునేందుకు మంచి వాతావరణం కల్పించడం స్వామి వారిఆశీస్సులు పొందేందుకు వసతులు కల్పించడంలో ప్రత్యేక కృషిచేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను ఆహ్లాద పరిచేందుకు ఆలయ అధికారులు చింతామణి (దేవనర్తకి) నాటకం ఏర్పాటుచేశారు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరగడంతో భక్తులు నాయకులను అధికారులను ప్రశంసించారు.తెప్పోత్సవం రథోత్సవం సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా మార్కాపురం డిఎస్పి యు నాగరాజు ఆధ్వర్యంలో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, అర్బన్ సీఐ కె సురేష్, కంభం సీఐ కెమల్లికార్జున, రాచర్ల ఎస్ఐ పి కోటేశ్వర రావు వివిధ మండలాల పోలీస్ సిబ్బంది సహకారంతో ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య, తమ సిబ్బంది,చైర్మన్ నరసింహులు, పాలకమండలి ఈ కార్యక్రమాల విజయవంతానికి తమ వంతు కృషి చేశారు.

## కనుల పండుగగా పట్టాభిరామస్వామి కళ్యాణ మహోత్సవం




**సింగరాయకొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతా సమేత పట్టాభిరామ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. సింగరాయకొండ మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలోని పట్టాభిరామ స్వామి ఆలయంలో ఉదయం సీత సమేత పట్టాభిరామస్వామి, లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి మూలవిరాట్లను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు కొనసాగాయి. శనివారం రాత్రి స్వామి వారు ఉత్సవ విగ్రహాలను వేదికపై ప్రతిష్టించి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతా సమేత పట్టాభిరామ స్వామివారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్పాలతో అలంకరించిన వాహనంపై గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. కోలాటాలతో సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. భక్తులు టెంకాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవ విశిష్టతను అర్చకులు విక్కిరాల లక్ష్మీ మనరసింహా చార్యులు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ వేడుకలో గ్రామస్తులు, భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.

## తిరుమల గౌరవం కాపాడండి.. బీఆర్ నాయుడు వెళ్లిపోవాలంటూ ఆందోళన




**కనిగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా గార్లపేట రోడ్డులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అనైతిక వ్యవహారాలు, అనుచిత వ్యాఖ్యలతో తిరుమల గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపిస్తూ ఆయన వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఘటనలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో పాల్గొన్న నాయకులు బీఆర్ నాయుడు వెళ్లి పోవాలి- తిరుమల గౌరవం కాపాడాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, కంటూ గురవయ్య, శిరప గోవర్దన్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, గూడూరి అబ్రహం లింకన్, మండాది కృష్ణారెడ్డి, రామనబోయిన శ్రీనివాసులు, గూడూరి అనిల్, ఏకుల వెంకట సుబ్బారెడ్డి, షేక్ సన్నీ, చీమలదిన్నె రమేష్, బత్తుల మాలి, కాసుల బాలయ్య, వంకదారి రాజా, షేక్ నెంబర్ షరీఫ్, సంగు వెంకటేశ్వరరెడ్డి, సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, కుమ్మరి, వేశపోగు గురుప్రసాద్, మద్ది తిరుపతయ్య, శ్యామల సాంబిరెడ్డి, మోరసుబ్బారెడ్డి, బోయల రాధాకృష్ణారెడ్డి, కన్నేటి సుబారెడ్డి, యాళ్ల కృష్ణారెడ్డి, దేవిరెడ్డి వెంకట స్వామిరెడ్డి, సూరసాని చిన్ని కాశిరెడ్డి, షేక్ పోలిచర్ల రహీం భాష, పాలువాది జయ రామచంద్ర, ఆవుల నారాయణరెడ్డి, నేలటూరి వెంకటరెడ్డి, సందీప్‌రెడ్డి, ద్వారశిల శేషిరెడ్డి, గోడి నారాయణరెడ్డి, చిన్నిగారు కొండలు, పైడాల నాగమోహన్‌రెడ్డి, పాలూరి కోటిరెడ్డి, కోమటిగుంట్ల రంగ నాయకులు, షేక్ షకీల, లక్ష్మీ, కోటమ్మ, చీమల కృష్ణారెడ్డి, జీవయ్య, పాపసాని కృష్ణారెడ్డి, పాపసాని శ్రీనివాసులురెడ్డి, కోలగాని సుబ్బయ్య, పాపసాని చంద్రమౌళీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం

### - అభివృద్ధికి చర్యలు వేగవంతం



**సింగరాయకొండ,ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి చెందిన యోగానంద లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ సూచించారు. శనివారం ఆయన పర్యాటక శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ సి. గంగాధర్, ఆర్కిటెక్ట్ రవిశంకర్, ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి క్షేత్రాన్ని పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ ముఖద్వారం విస్తరణ, మెట్లు, గాలి గోపురం, ఆర్చ్ నిర్మాణం, కొండపైకి వెళ్లే మార్గం మెరుగుదల, పుష్కరిణి అభివృద్ధి, గిరి ప్రదక్షిణ మార్గం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. భక్తుల కోసం కొండపై భోజనశాల, యాగశాల ఏర్పాటుపై కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భూమి హక్కులు, నిర్మాణాల వివరాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పర్యాటక శాఖకు పంపాలని దేవస్థానానికి సూచించారు. అవి అందిన వెంటనే కేంద్రానికి పంపించి ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధార్మిక మండలి చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు, ఈఓ కృష్ణవేణి, దేవాదాయ శాఖ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తౌశిక్ మృతి కేసు పునర్విచారణకు హైకోర్టు ఆదేశాలు

### - సమగ్ర దర్యాప్తు చేపట్టిన అడిషనల్ ఏ.ఎస్పీ



**సింగరాయకొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో ఫిబ్రవరి 14న ఆరవ తరగతి విద్యార్థి సయ్యద్ తౌశిక్ అనుమానాస్పద మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును పునర్విచారణ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు ప్రారంభ దర్యాప్తులో సింగరాయకొండ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, దోషులైన యాజమాన్యంకు వత్తాసు పలుకుతూ విచారణను పక్కదారి పట్టించారనే ఆరోపణలతో అసంతృప్తి చెందిన తౌశిక్ తల్లిదండ్రులు అలీ, మొలాభి హైకోర్టును ఆశ్రయించారు. తమ కుమారుడి మృతి ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ హత్య అని ఆ కోణంలో దర్యాప్తు జరగలేదని వారు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు న్యాయమూర్తి కేసును పూర్తిస్థాయిలో పునఃసమీక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు సూచనలు ఇచ్చింది. ఈ కేసును ఏఎస్పీ స్థాయి అధికారితో మళ్లీ సమగ్రంగా దర్యాప్తు చేసి, పూర్తి స్థాయి నివేదికతో ఈ నెల 7వ తేదీన న్యాయస్థానంలో హాజరు కావాలని ఆదేశించింది. హై కోర్టు ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా అడిషినల్ ఎస్పీ సౌజన్యను విచారణ అధికారిగా నియమించారు. ఈ క్రమంలో శనివారం ఏ.ఎస్పీ మూలగుంటపాడు గ్రామంలోని నవోదయ కోచింగ్ సెంటర్‌ను సందర్శించి సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. హాస్టల్ గదులు, తౌశిక్ మృతి చెందిన బాత్రూమ్‌ను నిశితంగా తనిఖీ చేసి, సిబ్బందిని ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని కోణాలను తిరిగి పరిశీలిస్తూ, సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

## ఘనంగా రాఘవేంద్ర హైస్కూల్ 17 వ వార్షికోత్సవం



**చీరాల టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
చీరాల పాపరాజు తోటలో ఉన్న రాఘవేంద్ర హైస్కూల్ నందు హైస్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి ఎం.మాధవి, విశిష్ట అతిథులు రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ నక్కలవెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాముఖ్య అతిథులు మాట్లాడుతూ హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని విద్యార్థులను విద్యావంతులు గా తీర్చిదిద్దడంలో రాఘవేంద్ర హైస్కూల్ విశేషంగా కృషి చేస్తుందని వారు అన్నారు. హైస్కూల్ కరస్పాండెంట్ గవిని మణికుమార్ మాట్లాడుతూ రాఘవేంద్ర హైస్కూల్ ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులకు విద్యను అందించడంలో కానీ, విద్యా ప్రమాణాలను అనుసరించడంలో మా హైస్కూల్ ముందుంటుందని విద్యార్థులకి క్రమశిక్షణతో పాటు విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం మిరియాల నాగేంద్ర ఫణికుమార్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 25-26విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు వేరువేరుగా నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సోషల్ అసిస్టెంట్ రాజు విజయ్‌కుమార్, స్కూల్ అడ్వైజర్ పావని ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిటిడి ప్రతిష్టను కాపాడండి

### - చైర్మన్ బిఆర్ నాయుడును తొలగించండి

### - ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ప్రజల ఆకాంక్షను నెరవేర్చండి

### - డాక్టర్ చింతలపూడి




**అద్దంకి ,ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది హిందువుల ఆరాధ్యదైవం అయిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను కాపాడాలని, చైర్మన్‌గా వున్న బిఆర్ నాయుడును వెంటనే పదవి నుంచి తొలగించాలని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌అన్నారు. శనివారం సింగరకొండలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ చింతలపూడి ఆలయం వెలుపల పత్రికల వారి సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం శ్రీవారి లడ్డు ప్రసాదంపై లేనిపోని దుష్ ప్రచారం చేసి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఆయన మండిపడ్డారు. అత్యున్నత దర్యాప్తు సంస్థ లడ్డులో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలవలేదని, స్పష్టం చేసినా, కూటమి నేతలు రాజకీయ లబ్దిపొందాలని, లడ్డుపై దుష్ ప్రచారం చేశారని ఆయన ధ్వజమెత్తారు. ఒక మహిళతో అసభ్యకరంగా వున్న వీడియోలు బయటకు వచ్చినా, చైర్మన్‌పై ఎటువంటి చర్య తీసుకపోవడం సిగ్గుచేటు అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎస్వీ, బిసి, చైర్మన్‌గా వున్న వ్యక్తి ఆడియో కాల్‌పై ఆరోపణలు రాగ, వెంటనే సంబంధిత వ్యక్తిచే రాజీనామ చేయించారని, చింతలపూడి గుర్తుచేశారు. ఈ పరిస్థితులలో బిఆర్ నాయుడు నైతిక బాధ్యత వహించి, స్వచ్ఛందంగా రాజీనామ చేయాలని లేని పక్షంలో కూటమి ప్రభుత్వం ఆయనను వెంటనే తొలగించాలని అశోక్‌కుమార్ డిమాండ్‌చేశారు.

## సోన పోరంబోకు భూమిపై ఆక్రమణలు తొలగింపు

వార్త ప్రభావం



**వేటపాలెం ఏప్రిల్ 4 ప్రభాతవార్త**
మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని నాయనపల్లి రెవెన్యూ సరిహద్దుల్లో ఉన్నసోనపోరంబోకు ప్రభుత్వ భూమిపై ఆక్రమణల నేపథ్యంలో శనివారం రెవెన్యూ, పంచాయతీ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేపట్టారు. శనివారం ప్రభాతవార్త దినపత్రికలో ప్రచురితమైన 'సోక పోరంబోకు ఆక్రమణ ' కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఆక్రమణ దారులుఏర్పాటు చేసిన స్తంభాలు, రేకులను తొలగించి ట్రాక్టర్ ద్వారా పంచాయతీ కార్యాలయానికి తరలించారు. అలాగే ఇదిప్రభుత్వ భూమి-ఎటువంటి నిర్మాణాలు చేయరాదు అనే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. భూమిపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని అధికారులు స్పష్టం చేశారు. అయితే ఈ భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నించిన వారిపై, జేసీబీ సాయంతో భూమిని ధ్వంసం చేసిన వారిపైఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆక్రమణలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను రక్షించేందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉరివేసుకుని యువతి మృతి



**పామూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
మండలంలోని అయ్యావారిపల్లె గ్రామానికి చెందిన బోడ మాధవి(24) అనే యువతి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందడం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పామూరులోని సెయింట్ మార్క్స్ స్కూల్ నందు ఉపాధ్యాయురాలుగా పని చేస్తుంది. ఈ క్రమంలో సంవత్సర కాలం నుండి నాగూర్ భాషా అను అతనితో చనువుగా ఉంటూ ఉండగా యువతి న్యూడ్ ఫొటోలను తీసుకొని తనతోఉన్న పరిచయంను మానుకుంటే తన దగ్గర ఉన్న ఫొటోలు వివిధ రకాల వాట్సప్ గ్రూపులలో ఫోస్టు చేస్తానని బెదిరిస్తూ ఉండగా శనివారం సాయంత్రం సుమారుగా 3గంటల నుండి 5గంటల లోపు ఇంట్లో ఎవరు లేని సమయంలో చున్నితో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయిందని తెలిపారు.

## అంగరంగ వైభవంగా హరిజాన్ పబ్లిక్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం



**వేటపాలెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
వేటపాలెం మండలం రామన్నపేటలో హరిజోన్ పబ్లిక్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత ఎమ్మెల్యేలకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తనను ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామి చేసిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణప్రాంతమైన రామన్నపేటలో ఇలాంటిపాఠశాలను స్థాపించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ముందుకొచ్చినకరస్పాండెంట్ పొగడదండ రవికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రారంభమైన తొలి ఏడాదిలోనే 250మందికి పైగా విద్యార్థులు చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ ప్రేమ, ఆప్యాయతలతో మంచి విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం పనితీరును ప్రశంసించారు. చదువు అంటే కేవలం మార్కులు మాత్రమే కాదని, మంచి సంస్కారం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతా భావం కలగాలని సూచించారు. ఈ పాఠశాల నుంచి వందలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలనిఆకాంక్షించారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య అందించడం గొప్ప విషయమని అన్నారు. ఏదైనా లక్ష్యాన్ని సాధించాలంటే కృషి, క్రమశిక్షణతో పాటు సరైన గురువు మార్గదర్శనం అవసరమని, అప్పుడు అసాధ్యం కూడాసుసాధ్యం అవుతుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ను ప్రస్తావిస్తూ, ఆయనకు రాజకీయాల్లో విశేష అనుభవం ఉందని, ప్రజలకు సేవ చేసే మంచి గుణం ఉన్న నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్యాలు, సాంస్కృతికకార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థిని నీలిమా గాంధారి విద్యా ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. చిన్న వయసులోనే గాంధారి విద్యలోప్రతిభకనపరిచిన నీలిమాను ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఆమె ప్రతిభితర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారిని సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పొగడదండ రవికుమార్, డైరక్టర్ హరిణి, పంచాయతీ రాజ్ శాఖ ఆడిట్ డైరక్టర్ శ్రీకాంత్, రిటైర్డ్ ఇంజనీర్ రామ సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ షేక్ షంషుద్దీన్, చీరాల మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, తదితర ప్రముఖుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి

### - ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్

### - వైసీపీ ఆధ్వర్యంలో నిరసన



**దర్శి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
టీటీడీ చైర్మన్ పదవిలో కొనసాగడానికి బీఆర్ నాయుడుకు అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం దర్శి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి గుడిలో ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి జడ్పీచైర్మన్ వెంకాయమ్మ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు కొలిచే దైవం తిరుపతి వెంకటేశ్వరస్వామి అని అలాంటి ఆలయానికి చైర్మన్‌గా ఉన్న బీఆర్ నాయుడు ఒకమహిళతో అసభ్యంగా ప్రవర్తించడం ద్వారా ఆయన విలువలు కోల్పోయారని, సభ్య సమాజానికి ,మహిళా లోకానికి తల వంపులు తెచ్చారని ఇలాంటి వ్యక్తి ఉన్నతమైన పదవులలో కొనసాగే అర్హత కోల్పోయారని విమర్శించారు. చంద్రబాబును లోకేష్‌ను తన చానల్ ద్వారా జాకీలతోపైకి ఎత్తుతారని అందుకే అంతటి పదవిని కట్టపెట్టారని దుయ్యబట్టారు. చిన్న చిన్న దేవాలయాలకు చైర్మన్‌ను నియమించాలంటే అతని గుణగుణాలు పరిగణలోకి తీసుకుంటారని, మరి ఏ అర్హత బీఆర్ నాయుడుకు ఉందని చంద్రబాబునాయుడు ఆ పదవిని కట్టబెట్టారో సమాధానం చెప్పాలన్నారు. బీఆర్ నాయుడు, చంద్రబాబునాయుడు కలిసి జగన్‌మోహన్‌రెడ్డి పై బురద చల్లాలని ఉద్దేశంతో లడ్డూలో కల్తీ ఉందనివిష ప్రచారం చేశారన్నారు. మీ స్వార్థ రాజకీయాల కోసందేవుడిని కూడా వాడుకుంటున్నారని ఆక్షేపించారు. ఈ ప్రభుత్వానికి ఏ మాత్రమ చిత్తశుద్ధి ఉన్నా బీఆర్ నాయుడును అనే వ్యక్తిని వెంటనే టీటీడీచైర్మన్ పదవిలో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, నుసుం నాగిరెడ్డి, పోశం మధుసూదన్‌రెడ్డి, సోము దుర్గారెడ్డి, ఇత్తడి దేవదానం, కేవీ రెడ్డి, సాంబశివరావు, మేడం మోహన్‌రెడ్డి, బండి గోపాల్‌రెడ్డి, మిల్లర్ బుజ్జి, కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, పాతంశెట్టి మురళి, తుళ్లూరు బాబురావు, కొడవటిజాన్, గాలిమూటి దేవప్రసాద్, గోగులమూరి లింగారెడ్డి, పొనుగంటి సత్యనారాయణ, అంకాల శ్రీనివాసరావు, పానం హుస్సూన్, పానెం మస్తాన్‌వలి, పానెం మజ్నువలి, పాలపోగు డగ్లస్, గొంది అప్పిరెడ్డి, అన్నపురెడ్డి బిక్షాల రెడ్డి, పాశం జయసింహ తదితరులు పాల్గొన్నారు.

## సంతమాగులూరు మండల వైసిపి కన్వీనర్ రాజీనామా



**సంతమాగులూరు, ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
సంతమాగులూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. అయితే పార్టీకి రాజీనామా చేయడం లేదని, వ్యక్తిగత కారణాల వలన పార్టీ తనకప్పగించిన బాధ్యతల నుండి తప్పుకుంటున్నట్లు ఆయన తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌కు అందజేస్తానని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగార్జునకు కూడా సమాచారం అందించినట్లు వెల్లడించారు. తన రాజీనామాను పార్టీ పెద్దలు ఆమోదించాలని కోరారు. ఇప్పటివరకు తనకు అండగా నిలిచిన మాజీ అద్దంకి ఇన్చార్జి పాణ్యం హనిమి రెడ్డి, ప్రస్తుత ఇన్చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు తనకు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ వారికి కూడా నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పాత ప్లాస్టిక్ దుకాణంలో అగ్నిప్రమాదం

### - లక్షకు పైగా ఆస్తి నష్టం



**కొరిసపాడు , ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
గ్రామాలలో పాత ప్లాస్టిక్ వస్తువులను సేకరించి నిల్వ ఉంచిన దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించి ఆస్తి నష్టం జరిగిన సంఘటన శనివారం మేదరమెట్ల గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన షేక్‌ఆలీబాబా గత కొన్ని ఏళ్ళుగా పరిసర గ్రామాలలో పాతప్లాస్టిక్ వస్తువులను, గృహాలలో విరిగిన ప్లాస్టిక్ కుర్చీలు, బల్లలు వంటి వస్తువులను కొని ఫ్యాక్టరీలకు అమ్ము కొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఉదయం 11 గంటలకు అతని గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద వార్త తెలుసుకున్న అద్దంకి ఫైర్ స్టేషన్ అధికారి వెంకట్రావు తన సిబ్బందితో ప్రమాద స్థలానికి వచ్చి ,మంటలను అదుపులోకి తీసుకువచ్చి పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. గూడెంలో సుమారు నాలుగు లక్షల విలువ గల ప్లాస్టిక్ వస్తువులు ఉంటే లక్ష ఇరవై వేల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ వెంకట్రావు గ్రామస్తులకు సూచించారు.

## పోటీ తత్వమే ఉన్నత శిఖరాలను చేరుస్తుంది

### - డిప్యూటీ డీఈవో డి. గంగాధర్




**అద్దంకి , ఎఫ్రియల్ 4,ప్రభాతవార్త**
జి ఎస్ ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఒకటి నుండి పదవ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు భాషలలో హ్యాండ్ రైటింగ్ కాంపిటేషన్ వేదిక జి ఎస్ ఆర్ హ్యాండ్ రైటింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ కాకాని పాలెం అద్దంకి వారు శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు హ్యాండ్ రైటింగ్ పోటీల్లో అద్దంకి నియోజకవర్గ స్థాయిలో 15 హై స్కూల్స్, ఎలిమెంటరీ స్కూల్స్ నుండి 600 మంది విద్యార్థులు పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక ఎన్విరాన్మెంటల్ సబ్ కమిటీ రాష్ట్ర సభ్యులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ డీఈవో ధర్మవరపు గంగాధర్ మాట్లాడుతూ చక్కగా వ్రాసేవారికి ఆలోచన కూడా అలాగే ఉంటాయని, ఇష్టంతో ప్రతి పోటీల్లో పాల్గొనే జిజ్ఞాస అలవర్చుకోవాలని పోటీ తత్వమే ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని విద్యార్థులను ఉద్దేశించి డిప్యూటీ డిఈఓ గంగాధర్ అన్నారు. ఈ పోటీలలో మొదట బహుమతిగా మొత్తం 20 మందికి షీల్డ్, మెరిట్ సర్టిఫికేట్‌తో పాటు 500 నగదు అందజేశారు. రెండు, మూడవ దశలలో మెరిట్ సర్టిఫికేట్ 40 మందికి అందంజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావూరి రఘు చందు, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, జ్యోతిచంద్రమౌళి, అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, మధు, ఆర్టిస్టు తేజ, శ్రీనివాసరావు, గండు వరలక్ష్మి, బి శ్రీలక్ష్మి, అర్చన, సూర్య, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రుని మిత్ర బృందం ఆర్థిక సహాయం



**అద్దంకి , ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
మిత్రునికి ఆపదలో అండగా నిలిచారు పూర్వవిద్యార్థులు అద్దంకిలోని శ్రీప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ లో 10వ తరగతి చదివిన చాపల్లి వెంకటనారాయణ అద్దంకి పట్టణంలోని గొట్టిపాటి రవికుమార్ నగర్‌లో నివాసం ఉంటూ లారీ డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. అతను 15 రోజులు క్రితం నరసరావుపేట డ్యూటీలో లారీ లోడు దించే క్రమంలో కాలు జారి క్రిందపడగా కుడి చేయి, కాలు ఫ్రాక్చర్ కాగా నరసరావుపేటలోని వీరయ్య చౌదరి ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా పథకం క్రింద శస్త్రచికిత్స చేయించుకున్నారు. తదుపరి మందులు, ఖర్చులు నిమిత్తం పూర్వవిద్యార్థుల సేవాస్ఫూర్తి కమిటీ వారు శనివారం వెంకటనారాయణకు రూ.41,000 ఆర్థిక సహాయం అందించారు. అవసరమైతే తమ బ్యాచ్ నుండి సహాయం అందిస్తామని, ధైర్యంగా ఉండమని కమిటీ సెక్రటరీ జ్యోతి రమేష్ బాబు తెలిపారు. ఆర్థిక సహాయం అందించినవారిలో జూలకంటి అక్కిరెడ్డి, ధర్మవరపు వెంకటరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, గోరంట్ల నరహరి, చెన్నుపల్లి నాగేశ్వరరావు, యర్రమోతు బొల్లారావు, కుందా బాలాజీ వున్నారు.

## తాజా మాజీ సర్పంచ్‌లకు ఘన సత్కారం




**అద్దంకి , ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలోని వైసిపి సానుభూతి పరులు, మద్దతుదారులైన తాజా మాజీ గ్రామ సర్పంచ్‌ల పదవీ కాలం ఇటీవల ముగిసింది. ఈ నేపద్యంలో శనివారం అద్దంకిలోని వైసిపి కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. అద్దంకి మండలం, కొరిశపాడు, జె.పంగులూరు, బల్లికురవ, సంతమాగులూరు మండలాలకు చెందిన తాజా మాజీ సర్పంచ్‌లు 45నుండి 50మందిదాక, ఈ కార్యక్రమానికి హజరు కాగ, వారిని దుశ్శాలువలతో సత్కరించి, పూలదండలతో అభినందించారు. అనంతరం మాజీ సర్పంచ్‌లు, పార్టీ ముఖ్యనేతలు, కన్వీనర్‌లు, డాక్టర్ చింతలపడి అశోక్‌కుమార్‌లను కూడ సత్కరించారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ చింతలపూడి



**అద్దంకి , ఎఫ్రియల్ 4, ప్రభాతవార్త**
మానవాళి పాపప్రక్షాళన కోసం శిలువపై ప్రాణాలర్పించి, ఏసుక్రీస్తు మరణాన్ని జయంతి తిరిగి లేచిన రోజును క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్న శుభ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు లోకానికి శాంతి, ప్రేమ, నిరీక్షణను పంచి, మహోన్నతమైన ఆదర్శవంతమైన మార్గాన్ని చూపారని ఆయన అన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ చింతలపూడి వెల్లడించారు.

## కోటతిప్పలలో సీతారామ కళ్యాణ మహోత్సవ వైభవం

### - భక్తులతో కిటకిటలాడిన గ్రామం



**కనిగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం కోటతిప్పల గ్రామంలో శనివారం నిర్వహించిన శ్రీ సీతారామకళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈపవిత్ర ఉత్సవంలో గ్రామ ప్రజలు విరివిగా పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయప్రాంగణం భక్తులతో నిండిపోగా, వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని యువకులు, పెద్దలు సమన్వయంతో ఉత్సవ ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయంత్రంస్వామివారి ఉత్సవ విగ్రహం గ్రామ వీధుల్లోనిర్వహించగా, భక్తులు గీతాలు పాడుతూ పాల్గొన్నారు. ఈ మహోత్సవం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులలో ఆనందోత్సాహాలు వెల్లవిరిశాయి.

